
# సత్యవాక్కు

# THE WORD OF TRUTH

## క్రైస్తవ మాసపత్రిక

December - 2011

సంవత్సర చందా రూ. 50/-



# సంక్షిప్త వార్తలు

2011నవంబరు 13,14,15 తేదీలలో కృష్ణాజిల్లా పరిటాలలోయున్న **క్రీస్తుసంఘము** తమ 25సంవత్సరాల రజతోత్సవ సువార్త సభలు జరిపించిరి. ఆ సభలలో సోదరులు టి.మణికుమార్(హైదరాబాద్), కె.బి.బి.చంద్రపాల్(విజయవాడు), కె.రవీంద్రనాధ్(నందిగామ), పి.జవహర్ బాబు(అంబారుపేట) గార్లును తదితరులును వాక్యపరిచర్య చేసిరి. స్థానిక **క్రీస్తుసంఘము** ముఖ్యప్రసంగీకులను ఘనముగా సన్మానించిరి. కూటములు మూడు దినములలోను హాజరైన వారందరికీ మంచి భోజన వసతి సదుపాయములు కల్పించబడెను. పరిటాలలో సోదరులు యమ్.రాజేంద్రకుమార్ గారు ఘనముగా సువార్త చేయుచున్నారు.

2011 నవంబరు 4నుండి 15వ తేదీవరకు రిక్కీగూటం గారు, వినయ్ డేవిడ్(న్యూడీల్లీ), రోజర్‌రైట(U.S.A).గార్లతో కలసి ఒరిస్సాలో సువార్త పర్యటన గావించిరి. కాకినాడ నుండి బొలాంగీర్ వరకు రైలులో వారు ప్రయాణించి,బొలాంగీర్, సంబల్‌పూర్, కొంధమాల్, నవరంగ్‌పూర్, కోరాపుట్ వగయిరా పట్టణాలను, సహోదరులను దర్శించి విశ్వాసములో నిలకడగా యుండవలెనని వారిని ప్రోత్సహించిరి. పలుచోట్ల సువార్తకూటములు జరిపించి వాక్యమును బోధించిరి. కొన్ని స్థలములలో అపవాది సంబంధులు ప్రతిఘటించిరి గాని యిదివరలోకంటే ఒరిస్సాలో ఇప్పుడు సువార్త చాటుటకు అనువుగా యున్నది. తదుపరి ఒరిస్సాలోని **క్రీస్తుసంఘము**లకు ఉచితముగా ఒరియ క్రొత్త నిబంధనలు కరపత్రికలు పంపిణీ చేయుటకు జాషువాగూటం గారు ప్రయత్నము చేయుచున్నారు.

2011 డిశంబరు మొదటి తేదీ శుక్రవారం ప్రత్తిపాడు మండలం చదలాడ గ్రామములో నిర్మించబడిన **క్రీస్తుసంఘ**ఆలయమును,బోధకుని గృహమును జాషువాగూటం గారు రిబ్బను కత్తిరించి ప్రతిష్టచేసిరి. ఆసందర్భముగా పులిమేరు, గోరింట,రఘుదేవపురం మొదలగు గ్రామములలో నుండి అనేకులు హాజరైరి.

# సత్యవాక్కు

## THE WORD OF TRUTH



P.o. Box -80, Kakinada, A.P. 533 001

Ph : 0884 - 2363722

Editor :

**Joshua Gootam**



*Pleading for Restoration of First Century Christianity*

సంపుటి - 32 | డిసెంబరు - 2011 | సంచిక -5


## ఈ యేసు ఎవరు ?

### (Who is this Jesus)

యేసుక్రీస్తు రాబోవుచున్నాడని పాత నిబంధన మనకు చెప్పుచున్నది. ఆయన వచ్చాడని క్రొత్త నిబంధనలోని సువార్తలు బోధించుచున్నాయి. ఆయన మరల రాబోవుచున్నాడని మిగతా క్రొత్తనిబంధన అంతా చెప్పుచున్నది. యేసు ప్రభువు ఈ లోకానికి వస్తాడని అనేకమంది ప్రవచించారు. వారిలో ప్రవక్తయైన యెషయా చెప్పిన ప్రవచనాన్ని ఈరోజు గమనించుదాము. యెషయా 9:6లో ఈలాగు ప్రవచింపబడినది : "ఏలయనగా మనకు శిశువు పుట్టెను. మనకు కుమారుడు అనుగ్రహింపబడెను. ఆయన భుజము మీద రాజ్యభారముండును. ఆశ్చర్యకరుడు, ఆలోచనకర్త, బలవంతుడైన దేవుడు, నిత్యుడగు తండ్రి, సమాధాన కర్తయగు అధిపతి యని అతనికి పేరు పెట్టబడును".

పై వాక్యభాగములో యేసుప్రభువు ఆశ్చర్యకరుడగు ఆలోచనకర్తయని పిలువబడ్డారు. సొలొమోను జ్ఞానమును వినుటకు షేబా దేశపురాణి బహు దూరము నుండి వచ్చింది. సొలొమోను మూడువేల

సామెతలు చెప్పాడు, వెయ్యిన్ని యయిదు కీర్తనలు రచించాడు (1 రాజులు 4:32). గాని యేసు సొలొమోను కంటే గొప్పవాడు. "విమర్శ సమయమున దక్షిణదేశపురాణి యీతరము వారితో నిలువబడి వారి మీద నేరస్థాపన చేయును; అమె సొలొమోను జ్ఞానము వినుటకు భూమ్యాంతములనుండి వచ్చెను; ఇదిగో సొలొమోను కంటె గొప్ప వాడు ఇక్కడ ఉన్నాడు" అని యేసు ప్రభువు బోధించారు (మత్త 12 : 42).

యేసుక్రీస్తు తన జ్ఞానాన్ని మనకియ్య గలరు. "అడుగుడి మీకియ్యబడును, వెదకుడి మీకు దొరకును, తట్టుడి మీకు తీయ్యబడును, అడుగు ప్రతివాడును పొందును, వెదకువానికి దొరకును, తట్టు వానికి తీయబడునని" ఆయన బోధించారు (మత్త 7:7,8). మరల "మీలో ఎవని కైనను జ్ఞానము కొదువగా ఉన్నయెడల అతడు దేవుని అడుగవలెను, అప్పుడది అతనికి అనుగ్రహింపబడును. ఆయన ఎవనిని గద్దింపక అందరికిని ధారాళముగ దయచేయువాడని" యాకోబు 1:5లో వ్రాయబడి యున్నది. ప్రార్థన ద్వారాను, ఆయన వాక్యపఠనము ద్వారాను మనమా యనపై ఆధారపడిన యెడల ఆశ్చర్యకరుడు, ఆలోచన కర్తయగు యేసుక్రీస్తు మనల్ని తప్పక జ్ఞానమార్గములో నడిపిస్తారు.

యేసు బలవంతుడైన దేవుడని యెషయా ప్రవచించాడు. బెత్లేహేములో శిశువుగా జన్మించినప్పుడే యేసు ఆరంభి చలేదు. ఆయన అంతకు ముందు నుండ యున్నారు. "యేసు అబ్రాహాము పుట్ట కమునుపే నేను ఉన్నానని" యూదులక చెప్పాడు (యోహా 8:58). ఆయన దేవుడ గనుక అబ్రాహాముకు ముందునుండి, ఆది నుండి యున్నవాడు. "ఆదియందు వాక్య ముండెను. వాక్యము దేవుని యొద్ద యుండెను, వాక్యము దేవుడై యుండె ను... ఆయనలో జీవముండెను; ఆ జీవమ మనుష్యులకు వెలుగై యుండెను... ఆ వాక్యము శరీరధారియై కృపాసత్య సంపూ ర్ణుడుగా మనమధ్య నివసించెను. తండ్రి వలన కలిగిన అద్వితీయ కుమారుని మహిమవలె మనము ఆయన మహిమను కనుగొంటిమి" అని యోహాను వ్రాసాడ (యోహాను 1:1, 4, 17).

మానవుల మధ్య మానవావతా రియై నివసింపవచ్చిన దేవుడు యేసు క్రీస్తు ఆయనకు ప్రకృతి మీద శక్తియుండెను ఆయన సముద్రము మీదనడిచార (యోహాను 2:1-11), గాలిని సముద్రము ను గద్దించి తుపానును నిమ్మళించారు (మత్తయి 8:23-27). మానవులకు సంభ వించే రోగాలపై ఆయన శక్తి కలిగి యుండె ను. కుంటివారిని, గుడ్డివారిని, కుష్ఠ రోగులను ఆయన ముట్టి బాగు చేసార (మత్త 9:27-31; లూకా 5:12-14 మార్కు 7:31-37). అపవిత్రాత్మలను

దయ్యములను ఆయన వెళ్లగొట్టారు (మార్కు 1:32-34, 39; మత్తయి 4:25). చనిపోయిన వారిని లేవదీసి మరణముపై ఆయనకు గల శక్తిని నిరూపించారు (లూకా 7:11- 18;8:40-42; 49-56; యోహాను 11 అధ్యా). ఆయన తానే చనిపోయి సమాధి చేయబడి మూడవ దినమున సజీవుడై తిరిగి లేచి ; మరింత ఘనముగా మరణముపై ఆయనకు గల శక్తిని నిరూపించారు (మత్తయి 28; మార్కు 16; లూకా 24; యోహాను 20). ఆయన మరల వచ్చినప్పుడు మానవులందరిని లేపుదునని వాగ్దానం చేసారు (1కొరింథీ 15). నిశ్చయముగా యేసుక్రీస్తు బల వంతుడైన దేవుడు.

మరల, యెషయా 9లో యేసు నిత్యుడగు తండ్రియని పిలువబడారు. తండ్రి అంటే సంరక్షించువాడు, పోషించు వాడని యర్థం. పాత నిబంధనలో భక్తుడైన యోబు పేదలకు సహాయార్థంగా తన సంపదను వినియోగించాడు. గనుక అతడు దరిద్రులకు తండ్రియని పిలువ బడ్డాడు (యోబు 29:16). యోసేపు ఫరోకు తండ్రియని ఆది 45:8లో పిలువ బడ్డాడు. ఈ రెండు సందర్భాల్లోను తండ్రి యను పదము సంరక్షించువాడు, పోషించు వాడనే భావంతో వినియోగింపబడినది. యేసుక్రీస్తు మనలను ప్రేమించుచున్నారు. తండ్రి తన బిడ్డల నెట్లు సంరక్షించి పోషించునో అట్లే ఆయన మనకును చేయుచు న్నారు. ఆయన జాలిగలవాడు. కనికర హృదయుడు. "తండ్రి తన కుమారుల యెడల జాలిపడునట్లు, యెహోవా తన యందు భయభక్తులు గలవారి యెడల జాలిపడునని" వ్రాయబడియున్నది (కీర్తన 103:13). "ప్రయాసపడి భారము మోసి కొనుచున్న సమస్త జనులారా, నా యొద్దకు రండి; నేను మీకు విశ్రాంతి కలుగ జేతును. నేను సాత్వికుడను, దీన మనస్సు గలవాడను గనుక మీ మీద నా కాడి ఎత్తుకొని నా యొద్ద నేర్చుకొనుడి; అప్పుడు మీ ప్రాణములకు విశ్రాంతి దొరకును" అని యేసు ప్రభువు మనలను పిలుచు చున్నారు (మత్త 11:28, 29).

యేసుక్రీస్తు సమాధాన కర్తయగు అధిపతియని యెషయా ప్రవచించాడు. యేసుక్రీస్తు ఈ భూమిమీద ఉద్భవించగా, సర్వోన్నతమైన స్థలములలో దేవునికి మహిమయు, ఆయన కిష్టులైన మనుష్య లకు భూమిమీద సమాధానమును కలుగుగాక యని" దూతలు స్తోత్రములు చేసారు (లూకా 2:14). యేసు మానవు లకు దేవునికి మధ్య సమాధానమును నెలకొల్పడానికి వచ్చారు. "కాబట్టి విశ్వాస మూలమున మనము నీతిమంతులముగా తీర్చబడి మన ప్రభువైన యేసు క్రీస్తు ద్వారా దేవునితో సమాధానము కలిగియుందము" అని రోమా 5:1లో అపో. పౌలు చెప్పుచు

న్నాడు. "మునుపు దూరస్థులైన మీరు ఇప్పుడు క్రీస్తు యేసునందు క్రీస్తు రక్తము వలన సమీపస్థులై యున్నారు. ఆయన మన సమాధానమైయుండి, మీకును మాకును ఉండిన ద్వేషమును, అనగా విధిరూపకమైన ఆజ్ఞలుగల ధర్మశాస్త్రమును తన శరీరమందు కొట్టివేయుటచేత మధ్యగోడను పడగొట్టి మన ఉభయులను ఏకము చేసెను. తన సిలువ వలన ఆ ద్వేషమును సంహరించి దాని ద్వారా వీరి ద్దరిని ఏకశరీముగా చేసి దేవునితో సమాధాన పరచవలెనని యీలాగు చేసెను. గనుక ఆయనయే మనకు సమాధానకర్తయై యున్నాడని " పౌలు ఎఫెసు లోని క్రైస్తవులకు ఉద్బోధించాడు (ఎఫెసీ 2:14-16).

మనము మన ప్రభువైన దేవుని పూర్ణహృదయముతోను, పూర్ణమనస్సుతోను, పూర్ణశక్తితోను, పూర్ణవివేకముతోను, ప్రేమించినప్పుడు మనకు గొప్ప సమాధానములభించును (లూకా 10:27).

యేసుక్రీస్తు ఎవరు? మనకు జ్ఞానమునిచ్చు ఆశ్చర్యకరుడు, ఆలోచనకర్త పాపక్షమాపణను నిత్యజీ వాన్ని ఇచ్చుబలవంతుడుడైన దేవుడు. మనలను ప్రేమించి సంరక్షించి పోషించు నిత్యుడగు తండ్రి. యేసు మానవులలో మానవులకు, మానవులకు దేవునికి సమాధానకర్తయగు అధిపతి. ఈ గొప్ప దేవుని సేవించి ఆరాధించడం మన విధి.

యేసుక్రీస్తునందు విశ్వాసముంచి, నీ పాపముల విషయమై మారు మనస్సు పొంది, ఆయనే దేవుని కుమారుడని నోటితో ఒప్పుకొని పాపక్షమాపణ నిమిత్తం బాప్తిస్మము పొందుము, నీ నిత్యరక్షణకు ఆయనే కారకుడు (హెబ్రీ 5:9).

## బోధకులు, వారి అర్హతలు విధులు

**( Preachers - Their Work and Responsibilities )**

బోధకులందరు అపొస్తలుడైన పౌలు తిమోతికి, తీతుకు వ్రాసిన పత్రికలు కంఠస్థము చేయవలెనని మనవి చేయుచున్నాను. పౌలు చెప్పిన సంగతులన్నీ ఇక్కడ మనం పఠించలేము గాని అతని హెచ్చరికలను కొన్నింటిని గమనించుదాం. మన పఠనం సంక్షిప్తము గానే యుండును.

**సత్యమునకు భిన్నమైన బోధచేయ వద్దని హెచ్చరించాలి(1 తిమోతి 1:3-4):**

క్రీస్తును, అపొస్తలులును, ఆత్మావేశ సువార్తికులును చేసిన బోధకే బోధకులు

నిశింతంగా కట్టుబడి యుండాలి. దాని నుండి తొలగి పోయిన యెడల చివరకు గందరగోళం, సమస్యలు వస్తాయి. యేమి బోధించాలో మనకు చెప్పబడినది గాని ఎట్లు బోధించాలో చెప్పబడలేదు. బోధకులందరు దైవికబోధకే కట్టుబడి యుండాలి. యితరులు కూడ నిశితంగా కట్టుబడి యుండాలని వారు హెచ్చరించాలి.

**మంచిపోరాటము పోరాడాలి: (1 తిమో1:18).**

"ఈమంచి పోరాటము పోరాడవలెనని యీ ఆజ్ఞను నీకు అప్పగించుచున్నాను". బోధకులు నిత్యము పోరాటములోమునిగి యుందురు. అది భౌతికపోరాటము కాదుగాని అది ఆత్మీయపోరాటము. ఒకనికున్న శక్తి అంతటి చొప్పున ఆపోరాటము కొనసాగించాలి. వారు కుళ్లు కుతంత్రములు చేయరాదు. క్రైస్తవులు వాటికి దూరముగా యుండాలి. క్రైస్తవపోరాటము ఆరోగ్యకరమైనది. మంచి బోధకుడెవడు దానికి భిన్నమైన విధంగా పోరాడలేదు.

**విశ్వాసమును మంచిమనస్సాక్షిని కలిగి యుండాలి (1తిమోతి 1:18-19):**

విశ్వాసులకు ఒక్క మారే అప్పగింపబడిన బోధను గూర్చి క్రైస్తవులందరు పట్టుదల కలిగి యుండాలి.దానిని మంచి మనస్సాక్షి కలిగి గట్టిగా పట్టుకోవాలి. బోధకుని ఉద్దేశ్యములను ప్రజలు శంకించిన యెడల అతని పని ప్రయోజనకరము కాదు. విశ్వాసమును మంచి మనసాక్షిని కలిగియుండని బోధకుడెవడు విజయము సాధించలేడు. ఒక మనష్యుని యధార్థతను ప్రజలు ప్రశ్నించునపుడు అతని పలుకుబడి కృషించిపోవును.

**వీటిని మనస్కరించుము (1 తిమో 4:5):**

ఆరు సంవత్సరముల మట్టుకు వైద్యవిద్య నభ్యసించిన తర్వాత వైద్యుడు ఒక స్పెషలిస్టుగా మరికొంత తర్ఫీదు పొందును. అటు తరువాత రాత్రింబగళ్లు అతడు ప్రజల ప్రాణములను కాపాడుటకు ప్రయత్నించును. అయితే సువార్త ప్రకటించుట ద్వారా ఆత్మలను రక్షించేపని వైద్యవృత్తి వలన శారీరక బాధను తొలగించుట కంటే శ్రేష్టమైనది. ఎవడైన తనకున్నదంతయు సువార్తకు సమర్పించుటకు ఇష్టపడని యెడల అట్టి వాడు మరొక వృత్తి నేర్చుకోవాలి.

**నిన్ను గూర్చియు నీ బోధను గూర్చియు జాగ్రత్తపడుము (1తిమో 4:16):**

పెద్దలైనవారు తమ మట్టుకు తాము జాగ్రత వహించవలసిన వారైయుండగా బోధకుడైనవాడు తనను గూర్చియు తన బోధను గూర్చియు జాగ్రత్త వహించవలెను. బోధకుడు తన జీవిత విధానాన్ని గూర్చి తన బోధను గూర్చి జాగ్రత్తపడాలి. అతడు జాగ్రత్త వహించకపోతే ఘోరముగా

విఫలుడవును.

**పరుల పాపములో పాలివాడవై యుండకుము (1తిమో 5:22):**

ఒకడు పాపము చేయకుండా యుండుటచాలదు సరిగదా అతడు ఇతరుల పాములో పాలిభాగస్థుడు కాకూడదు. అతడు అబద్ధ బోధచేయరాదు, అక్రమము చేయరాదు, దుష్టత్వము జరిగించరాదు. పాపములో యున్నవానిని రక్షించుటకు బోధకుడు శాయశక్తులా ప్రయత్నించాలి. అతని పాపమును సహించ కూడదు. వ్యభిచారములో పట్టుబడిన స్త్రీ యెడల యేసు జాలిగలిగి ప్రవర్తించినను "నీవు పోయి ఇకను పాపము చేయకుము" అని ఆయన ఆమెను హెచ్చరించారు.

**నీవు పవిత్రుడవుగా యుండాలి (1 తిమోతి 5:22):**

క్రైస్తవులందరు పవిత్రముగా యుండాలి. అయితే బోధకులను నాయకులుగాను ఉపదేశ కులుగాను పరిగణించుట వలన వారు మనసావాచా శుద్ధులై యుండాలి. ప్రతి బోధకుడు ఈ హెచ్చరికను తీవ్రముగ మన్నించాలి. పాటించాలి. ఒకడు పవిత్రముగా యుండాలంటే అతడు తన మనస్సును పవిత్రముగా యుంచుకోవాలి. అతడు ఆరోగ్యకరమైన మంచి తలంపులను తలంచాలి.

**వీటిని విడిచి పారిపొమ్ము (1 తిమో 6:11):**

ఇక్కడ ధనాపేక్షను గూర్చి పౌలు చెప్పుచున్నాడు. ధనాపేక్ష సమస్త కీడుల కుమూలము. కొందరు దానిని ఆశించి విశ్వాసము నుండి తొలగిపోయి నానా బాధలతో తమ్మును తామే పొడుచుకొనిరి. ధనాపేక్ష విగ్రహారాధనతో సమానము. బోధకుడు గాని సంఘ పెద్దలుగాని ధనాపేక్ష కలిగిన వారు కాకూడదు.

**నిత్యజీవమును చేపట్టుము (1 తిమో 6:12) :**

నిత్య జీవమును పట్టుకొనుచూ యుండాలి. ఒకడు క్రైస్తవు డైన తరువాత అతడు జీవన దాతయగు దేవునిలో ప్రవేశిస్తాడు. ఆరీతిగా జీవములో ప్రవేశిస్తాడు, గాని అతడు ఫలములు ఫలించక పోతే ఆ జీవము నుండి వేరుచేయబడి నిత్యజీవాన్ని కోల్పోతాడు. గాని అంతము వరకు పట్టుదల కలిగియున్నవాడే జీవములో ప్రవేశిస్తాడు.

ధనవంతులైన వారు దేవునియందే నమ్మికయుంచుడని చెప్పబడాలి (1 తిమో 6:17). బోధకుడు లోభత్వము వలన కలుగు దుష్టత్వము నుండి తొలగి పోవుటయే గాక ధనవంతు లైనవారు అస్థిరమైన ధనమునందు నమ్మిక యుంచక సమస్తమును మనకు ధారాళముగా దయ చేయు దేవునియందే నమ్మికయుంచాలని

చెప్పబడాలి. విస్తారమైన ధనమును సంపాదించుకొనిన వారు గర్విష్టులయ్యే ప్రమాదమున్నది. అట్టివారిని దేవుడు అసహ్యించుకొంటారు.

**పనికి వచ్చు మాటలనే పలుకుము (2 తిమో 1:13):**

"హిత వాక్య ప్రమాణ మును గైకొనుము". బోధకుని సంభాషణ పవిత్రముగా యుండుటయే గాక అది హితవాక్యముతో మిళితమైనదై యుండాలి. పనికిరాని మతశాఖల మాటలను పలికే అలవాటును చాలమంది కలిగి యున్నారు. ప్రెయిజ్‌దలార్డ్, మరనాత మొదలగు మాటలతో వారు పలకరిస్తారు. బోధకుడు ఇట్టిదురలవాట్లను అనుకరించరాదు. గుడికి వెళ్లావా? మతము పుచ్చుకొన్నావా? అనే మాటలను కూడ విసర్జించాలి. క్రీస్తు సంఘబోధ, క్రీస్తు సంఘ సందేశము అనునవి కూడ ఈ కోవకు చెందినవే, క్రీస్తుబోధనే సంఘము బోధిస్తాది. సంఘానికి దాని బోధ (సిద్ధాంతము) యేమీ లేదు. క్రీస్తు సందేశమే సంఘము ప్రచురిస్తాది. దాని స్వంత సందేశమంటూ యేమీ లేదు.

**నీవు నా వలన వినిన సంగతులను ఇతరులకును బోధించుటకు సామర్థ్యము గల నమ్మకమైన మనుష్యులకు అప్పగిం పుము (2 తిమోతి 2:2-4) :**

బోధకుడు తాను నేర్చుకొనిన సత్యాన్ని యితరులకును అందజేయాలి. సత్యము నుండి ఏ మాత్రము తొలగిపోయినా విశ్వాస భ్రష్టత్వము సంభవించును. గనుక సామర్థ్యము గల నమ్మకమైన వారికి బోధకుడు తర్ఫీదు నియ్యాలి. వారు వినువారిని చెరుపుటకే గాని మరి దేనికిని పనికిరాని మాటలను గూర్చి వాదము పెట్టుకొనకూడదని హెచ్చరింపబడాలి (2 తిమో2:14). నిష్ప్రయోజనమైన వాదములు పెట్టుకొనవలదని పౌలు తిమోతిని, తీతును పదేపదే హెచ్చరించాడు. అట్టి వాదములకు ప్రయోజనముండదు, సరిగదా అవి విభేదాలకు దారితీయును, ఆత్మలు నాశనమగును. అందు వలన మన బోధకులందరు పనికిరాని వాదములు పెట్టుకోరాదని హెచ్చరింపబడాలి. కొన్ని వాస్తవములు చర్చించుట మంచిది. వాటిని ప్రశాంతముగా, న్యాయబద్ధముగా జరిగించాలి. గాని మాటలతో జయించ డానికే వాదములు పెట్టుకోకూడదు.

**సత్యవాక్యమును సరిగ విభజించుము :**

"దేవుని యెదుట యోగ్యునిగాను సిగ్గుపడనక్కరలేని పనివానిగాను సత్య వాక్యమును సరిగా ఉపదేశించు వానిగాను నిన్ను నీవే దేవునికి కను పరచుకొనుటకు జాగ్రత్తపడుము" (2 తిమో 2:15). బోధకుడు సత్యవాక్యమును సరిగ విభజించాలి. దేవుని యెదుట యోగ్యునిగా కనబడాలంటే

ఒకడు సత్యవాక్యము నెరిగి యుండాలి, దానిని సరిగ బోధించువాడై యుండాలి. ఒకడు శ్రద్ధగా దేవుని వాక్యమును చదివితేనే గాని ఆ పనిచేయ లేడు. బోధకుడు దేవుని వాక్యాన్ని శ్రద్ధగా చదవాలి, చక్కగా బోధించాలి.

**యౌవనేచ్ఛల నుండి పారిపొమ్ము :**

"నీవు యౌవనేచ్ఛల నుండి పారిపొమ్ము" అని పౌలు తిమోతిని హెచ్చరించాడు (2 తిమోతి 2:22). బోధకుడు యౌవనకాలకోరికలను గూర్చి జాగ్రత్తగ యుండాలి. మంచి బోధకులైనను శోధనలో పడ్తారు. శోధనలకులొంగి పోకుండ యువక భోధకులు మెలకువగా యుండాలి. శరీరాశలకు లొంగి తమ నిత్య జీవితమును కోల్పోయిన చాల మంది బోధకులన్నారు, వారి కోవకు చెందకుండ యుండాలి.

**అన్ని విషయములలో మితముగా యుండుము (2 తిమో 4:5):**

పెద్దలైన వారే కాదు, బోధకులు కూడ అన్ని విషయము లలోను మితముగా యుండాలి. అనవస రమైన ముచ్చటలతో ఇతరులను మనం సరిగా నడిపించలేము. కొందరు బోధకులు వదరబోతులు. అట్టి వారితో జ్ఞానయుక్తమైన సంభాషణ చేయ డంకష్టం.

శ్రమపడుము, సువార్తికుని పనిచేయుము(2 తిమో 4:5): సువార్తను ప్రకటించుట సులభమైన పనికాదు. మనలో యున్న శ్రేష్టమైన తలాంతును దాని కొరకు వెచ్చించాలి. కొన్ని సార్లు కష్టతరమైన ప్రదేశములకు వెళ్లవలసి వస్తాది, శ్రమలననుభవింపవలసివస్తాది. సువార్త కొరకు కష్టపడుటకు ఇష్టపడని వారు ఆ పనిలో ప్రవేశింప రాదు.

ఒకడు తన సామర్థ్యము కొలదీ పనిచేస్తేనే అతడు సువార్తికుని పనిచేయ గలడు. సువార్తికుని పని సేవచేసే పని. క్రీస్తు సేవ చేయుటకు సువార్తికుడు అన్ని వేళలా సిద్ధముగా యుండాలి.

**కఠినము... [illegible] తీతు 1:13 :**

సత్యము నుండి తొలగిపోవు చున్నవారిని కఠినముగా గద్దించాలని సువార్తికుడు హెచ్చరింపబడినను, అట్టి సందర్భము ఉద్భవించే వరకు అతడా పనిచేయకూడదు. సరిగదా ఆ గద్దింపు ప్రేమపూర్వకముగా యుండాలి. కక్షచేత గాని, ఈర్ష్య చేతగాని యుండకూడదు. సహోదరుడెవడైనను అసత్యమును బోధించుచున్నయెడల అతని ప్రేమతో గద్దించి మంచి దారికి తీసికొని రావలెను.

సంఘ సభ్యులు "అధిపతులకును అధికారులకును లోబడి ఉండవలెననియు ప్రతిసత్కార్యము చేయుటకు సిద్ధపడి యుండవలెననియు మనుష్యులందరి యెడల సంపూర్ణమైన సాత్వికము ను కనుపరచుచు ఎవని దూషింపక

జగడమాడని వారును, శాంతులునై యుండవలెననియు" బోధకుడు వారికి బోధింపవలెను (తీతు 3:1-2). ప్రభుత్వాధికారులు, అధిపతులు చేయు కొన్ని సంగతులు మనకు ఇష్టముండక పోవచ్చును. అయినను వారికి లోబడి యుండాలి. సంఘ పెద్దలు వారిపై పర్యవేక్షణ చేయువారని సభ్యులెల్లరు జ్ఞాపకముంచుకోవాలి. సభ్యులు పెద్దలకు లోబడి యుండాలి. అట్లే ప్రభుత్వాధికారులకును లోబడి యుండాలి.

క్రైస్తవులు సత్కార్యములు చేయుటకు సిద్ధపడియుండాలి. ఆపదలలో యున్నవారికి సహాయం చేయుట క్రైస్తవుని యొక్క విధియైయున్నది. ఆపదలలో యున్నవారిని ఆదుకోకుండా దేవునికి ఇష్టులముగా యుండలేము. మత్తయి 25:31 నుండి 46 వరకు చదువుము.

**మతభేదములు కలిగించు వానిని విసర్జించుము :**

"మత భేదములు కలిగించు మనుష్యునికి ఒకటి రెండు మారులు బుద్ధి చెప్పిన తరువాత వానిని విసర్జించుము" అని పౌలు తీతును హెచ్చరించాడు. "అట్టి వాడు మార్గము తప్పి తనకు తానే శిక్షవిధించుకొనినవాడై పాపము చేయుచున్నాడని నీవెరుగుదువు" (తీతు 3:10-11). మతభేదములు కలిగించు వాడు అక్రమ జీవితాన్ని జీవించువాని కంటే ప్రమాదకరమైన వాడు. అక్రమ జీవి యొక్క పాపాన్ని ప్రజలు గమనిస్తారు. అయితే భేదములు కల్పించువాడు సంఘమును పెడద్రోవ పట్టించును. అందుకే యేసు ప్రభువు అబద్ధ బోధకులను నిశితంగా ఖండించారు.

"మనవారును నిష్ఫలులుకాకుండు నిమిత్తము అవుసరమును బట్టి సమయోచితముగా సత్క్రియలను శ్రద్ధగా చేయుటకు నేర్చుకొనవలెను" (తీతు 3:14). ప్రతిబోధకుడు పైన చెప్పబడిన సంగతులను పఠించి పాటించవలెను. పై విషయములలో నిర్లక్ష్యము చేస్తే సువార్త పనిని నిర్లక్ష్యము చేసినయట్లే.

- ఎల్.ఆర్. విల్సన్

## దేవుడు జతపరచిన విషయములు

**(Things God has Joined together)**

బైబిలు గ్రంధములోని పాతనిబంధన హెబ్రీ భాషలోను, క్రొత్త నిబంధన గ్రీకు భాషలోను వ్రాయబడెను. పాత నిబంధనలో హెబ్రీ బాషలో దేవుడు అనే పదము ( God ) ఏక వచనములోను, బహువచనములోను వాడబడినది. ఏక

వచన రూపమైన ఏలీ (El) అనే పదము 500 సార్లు బహువచన రూపమైన ఎలోహిమ్ ( Elohim) అనే పదము 3 వేలసార్లు కనబడుచున్నది బహువచనరూపమైన ఎలోహిమ్ (God) అనే పదము దైవత్వము (God head ) అనే అర్ధమును ఇచ్చుచున్నది. అనగాదైవత్వములో ఒకటి కంటే ఎక్కవ మంది వ్యక్తులు ఉన్నారని తెలియచున్నది. బైబిలులోని క్రొత్తనిబంధన చదువుచున్నపుడు ఒకడు దేవుని గూర్చి ఈలాగు తెలిసికొనగలడు. ఆయన తండ్రి, ఆయన కుమారుడు, ఆయన పరిశుద్ధాత్ముడు. కనుక దేవుడు ముగ్గురు వ్యక్తులుగా ఉన్నారు (యోహాను 1:1,14 యోహాను 10:30 మత్తయి 28:19 అపో5:3,4). తండ్రి, కుమారుడు మరియు పరిశుద్ధాత్ముడు ఒకే దేవుడై యున్నారు. బైబిలు ఈలాగు బోధించు చున్నది "దేవుడు జతపరచిన వారిని మనుష్యుడు వేరు పరచకూడదని చెప్పెను (మత్తయి 19:6).

దేవుడు ఏ విషయములను జత పరచి యుంచెనో నాతో కలసి ఆలోచన చేయవలెనని కోరుచున్నాను.

1 క్రీస్తు -ఆయన రక్తము - రక్షణ - ఆయన సంఘము అనునవి జతచేయబడిన అంశములు :-

క్రీస్తు రక్తము ద్వారా రక్షణ పొంది క్రీస్తులోనికి ఆయన సంఘములోనికి చేర్చబడుట బైబిలు తెలియజేయు చున్నది అలాగున అవి జతచేయబడి యున్నవి. గమనించండి : మత్తయి 16:18లో "నేను నా సంఘమును కట్టుదును" అని క్రీస్తు చెప్పెను.

ఎఫెసీ 1:22,23 లో సంఘము క్రీస్తు శరీరమని మనము చదువుచున్నాము. కొలస్సీ1:18. క్రీస్తు సంఘమునకు శిరస్సు అనిబోధించుచున్నది. అపో 20:28; 1పేతురు 1:18-20లో పాపవిమోచన కొరకై క్రీస్తు రక్తము చిందించెనని మనము నేర్చుకొనుచున్నాము. సంఘము అనగా (ఇటుకలు, సిమ్మెంటుతో కట్టబడినది కాదు) క్రీస్తు రక్తము వలన రక్షింపబడిన వారు. సంఘమనగా ఆత్మ సంబంధమైన దేవుని గృహము (1తిమోతి 3:15). క్రీస్తు -క్రీస్తురక్తము -రక్షణ - ఆయన సంఘము అనునవి జతచేయబడిన అంశములు. అనగా మనము క్రీస్తుకు చెందిన వారమైతే ఆయన రక్తము ద్వారా రక్షణ పొందాలి; ఆయనరక్తము ద్వారా రక్షణపొందితే ఆయన సంఘములో ఉంటాము. ఎవరైతే క్రీస్తు రక్తము వలన పాపక్షమాపణ పొందుతారో వారు రక్షణ పొందిన వారుని క్రీస్తు తానే సంఘములోనికి చేర్చునని బైబిలు బోధించు చున్నది (అపో 2:38,47).

దీనిని బట్టి మనము ఏమి నేర్చుకొనుచున్నాము ?

క్రీస్తు సంఘమునకు వెలుపల రక్షణ పొందినవారు లేక క్రైస్తవులు ఉండరని తెలియుచున్నది. రక్షణ క్రీస్తులో క్రీస్తు రక్తము ద్వారా మాత్రమే మరియు రక్షణ పొందినవారు క్రీస్తుసంఘములోనే ఉందురు.

**2.** అదేవిధముగా బైబిలులో దేవుడు జతపరచిన మరోవిషయము ఏమనగా -క్రీస్తునందు విశ్వాసము-పాపముల విషయమైన మారుమనస్సు -క్రీస్తును ఒప్పుకొనుట, బాప్తీస్మము మరియు రక్షణ. క్రీస్తులోనికి రక్షణ పొందాలని అంటే ఒకడు క్రీస్తునందు విశ్వాసముంచి పాపముల నిమిత్తమై మారుమనస్సు పొందిక్రీస్తు దేవుని కుమారుడని నోటితో ఒప్పుకొని పాప మోచనకొరకై బాప్తీస్మము పొందవలెనని బైబిలు బోధించుచున్నది. కావున దేవుడు జతపరచిన విషయము లను ఎవరూకూడా ఒకదానిని నుండి మరొకటి విడదీయ జాలరు. మార్కు 16:16 నమ్మి బాప్తీస్మము పొందినవాడు రక్షింపబడును.

అపో.కా. 2:38 పాపక్షమాపణ పొందుటకు గాను మారుమనస్సు పొంది బాప్తీస్మము పొందాలి.

అపో.కా. 8:35-39 నపుంసకుడు క్రీస్తునందు విశ్వసించి బాప్తీస్మము పొందు తాని చెప్పినపుడు నపుంసకుడు క్రీస్తు దేవుని కుమారుడని ఒప్పుకొనిన దానిని బట్టి పిలిప్పుఅతనికి బాప్తీస్మమిచ్చెను.

కనుక పాపములనుండి రక్షణ పొందాలంటే ఒకడు క్రీస్తు యొక్క సువార్త విని, క్రీస్తునందు విశ్వాసముంచి పాపముల నిమిత్తమైన మారు మనస్సు పొంది క్రీస్తు నామమును ఒప్పుకొని బాప్తిస్మము పొందాలి. అనగా పాప క్షమాపణ నిమిత్తమై క్రీస్తు యొక్క అధికారము క్రింద నీటిలో ముంచ బడాలి.

**3.** దేవుడు జతపరచిన మరి యొక విషయము మరణము, పునరు ద్ధానము, తీర్పు, నిత్యత్వము.

హెబ్రీ 9:27 "మనుష్య లోకస్సారే మృతిపొందవలెనని నియ మింపబడెను ఆతరువాత తీర్పుజరుగును". తీర్పు తీర్చబోయెడి ఒక దినమును దేవుడు నిర్ణయించియున్నాడు (అపో 17:30,31). నన్నునిరాకరించి నామాటలను అంగీకరిం పని వానికి తీర్పుతీర్చు వాడొకడుకలడు నేను చెప్పిన మాటయే అంత్యదినమందు వానికి తీర్పుతీర్చును (యోహాను 12:48).

ఆఖరి దినమందు అనగా తీర్పుది నమున మరియు పునరుద్ధాన దినమున దేవుని శక్తి వలన మృతులైన వారందరు సజీవులై లేపబడుదురు. క్రీస్తు ప్రభువు చెప్పిన ప్రకారము "దీనికి ఆశ్చర్య పడకుడి; ఒక కాలము వచ్చుచున్నది ఆకాలమున సమాధులలో ఉన్న వారందరు ఆయన శబ్దము విని మేలు చేసిన వారు జీవపున

రుత్థానమునకు కీడు చేసిన వారు తీర్పు పునరుత్థానమునకును బయటికి వచ్చెదరు (యోహాను 5:28,29). చెడ్డవారిని లేక దుష్టులను గూర్చి ఈలాగు చెప్పుచున్నాడు నిత్యశిక్షకు పోవుడి. కాని రక్షింపబడి నవారిని లేక నీతిమంతులను గూర్చి క్రీస్తు చెప్పునదేమనగా నిత్యజీవము లోనికి ప్రవేశించండి (మత్తయి 25:46).

గమనించండి పాపులకు నరకము లో నిత్యశిక్ష మరి రక్షింపబడినవారికి పరలోకములో నిత్యజీవము. అందరికి మరణము అనేది తప్పని సరి అలాగుననే మరణము నుండి పునరుత్థానము. రక్షింప బడినవ్వారికి, రక్షింపబడనివారికి పునరు త్థానము తరువాత దేవుని ఎదుట తీర్పు నకు ప్రత్యక్షముకావలెను. అతరువాత పర లోకములో గాని, నరకములోగాని నిత్య ము జీవించియుండవలెను.

ఈజీవితములో మాత్రమే నిత్య త్వములో, ఎక్కడ ఉండాలి అనేది నిశ్చయిం చుకొనవలెను దేవుడు ఏవ్యక్తిని నరకము లోనికి పంపడు, పంపబోడు. ఎందుకనగా ఆయన ప్రేమయైయున్నాడు . (యోహాను 3:16). అందరును పాపముల విషయమై పశ్చత్తాపము పొంది క్రీస్తు ద్వారా రక్షణపొంది పరలోకములో ఆయనతో కూడా నివసించాలని ఆయన కోరిక. చీకటిలోనుండి తన్నుతాను రక్షించుకొను నట్లు ఆయన మానవుని విడిచిపెట్టే దేవుడు కాదు. మానవులందరూ ఆయన తో కూడా ఉండాలి అని ఆయన చిత్తము అని బైబిలు చెప్పుచున్నది. మానవుడు తనకేది కావాలో ఎంపిక చేసుకొనే స్వేచ్ఛను దేవుడు మానవునికి ఇచ్చాడు. కాని ప్రజలందరూ క్రీస్తును కోరుకొని ఆయన ద్వారా పరలోకములో నిత్యము జీవించి యుండాలి అనునది దేవుని యొక్క కోరిక.

- సన్నీదేవిడ్

**మీరు సత్యవాక్కు సాలు చందా చెల్లించారా? లేదా ఇప్పడే 50/- రూ||లు పంపించి మీ పత్రిక కొనసాగించుకొనండి. క్రొత్తవారిని చేర్పించండి.**

**- ఎడిటర్**

# దేవునితో వాదించకు
## (Do not argue with God)

నయమాను తన భయంకరమైన కుష్టురోగము నుండి స్వస్థత నొందుటకు ప్రయత్నించుచుండగా, యొర్దాను నదిలో ఏడుమార్లు మునుగుమని ప్రవక్త ద్వారా ఆదేశింపబడెను (2రాజులు 5వ. అధ్యా). కాని సిరియా దేశములో ప్రధానమైన స్థాయిలో ఉన్న నయమాను ఈనాడు చాలా మందివలే గర్వించి అయిష్టతను ప్రదర్శించాడు. "దమస్కునదులైన అబానాయును ఫర్పరును ఇశ్రాయేలు దేశములోని నదులన్నిటి కంటే శ్రేష్టమయినవి కావా? వాటిలో స్నానము చేసి శుద్దినొందలేనా? అనుకొని రౌద్రుడై తిరిగి వెళ్ళిపోయెను (2 రాజు 5:12). అతడు కంటికి కనబడే విధముగా తనకు స్వస్థత కలుగునని తలంచాడు (2 రాజు 5:11). కాని సులభ పద్ధతిలో ఏడుమార్లు యొర్దానులో మునుగుమని ఆదేశించబడ్డాడు దానిని నయమాను అవమానముగా తలంచాడు. అతనికి దేవుని యొక్క సంకల్పము ఇష్టములేదు.

అలాగే నయమాను వంటి మనస్సు కల్గిన వారు నేడు బాప్తిస్మము యొక్క అవసరతను గూర్చి దేవుని ప్రశ్నిస్తూయున్నారు. అపో.కా. 2:38, 22:16, రోమా 6:3,4 మొ॥గు లేఖన భాగాలలో చెప్పబడిన రీతిగా బాప్తిస్మమనునది పాపక్షమాపణకొరకు, క్రీస్తుతో కూడా చనిపోయి, ఆయన రక్తములో కడుగబడుట అని తెలియజేయుచున్నది. దేవుడు లేఖనములలో సులువుగా చెప్పినను చాలామంది దానిని అంగీకరించుట లేదు. "నమ్మిబాప్తిస్మము పొందిన వాడు రక్షింపడును" (మార్కు 16:16). కాని చాలామంది నయమాను వలె దృశ్యమైన వాటి కొరకు కోరుచున్నారు - అవి పరిశుద్ధాత్మ నింపుదల ఉండాలని, అంతరాత్మ ప్రబోధము చేయాలని అపుడు రక్షింపబడతాము అని అనుకొనుచున్నారు. నయమాను వలె దేవుడు ఇచ్చే రక్షణను అంగీకరించక దేవునితో వాదములాడుటకు మొదలు పెట్టుచున్నారు. దేవుని యందు విశ్వాస ముంచుటకు బదులుగా వారు దేవుని సంకల్పాన్ని లేక ప్రణాళికను ప్రశ్నించుచున్నారు.

కొందరు సంఘము విషయములో కూడా నయమాను యొక్క స్వభావాన్ని కల్గియుంటున్నారు. మన అందరికి తెలిసిన విధముగా క్రీస్తు తన ఒకే ఒక సంఘమును కట్టుదునని, సంఘము ఆయనకు వధువు అని లేఖనములలో చెప్పెను. సంఘము క్రీస్తు శరీరము. రక్షించబడినవారు ప్రతీవారు

దినదినము దానిలో చేర్చబడుదురు (మత్తయి 16:18 ఎఫెసీ 5:31, కొలస్సీ 1:18 అపో 2:47). కాని కొందరు క్రీస్తు చెప్పిన ఆ సంఘముతో తృప్తి చెందక, తల్లి సంఘము లేక వారికి తోచిన సంఘము కావాలని కోరుకుంటున్నారు. కావున వారు దేవునితో వాదించుచున్నారు. నయమాను నదులను గూర్చి వాదించిన రీతిగా మాకు "మంచి సంఘములు" ఉన్నవని వాదించుచున్నారు. కాని వారు దేవుని, దేవుని ప్రణాళికను మరచిపోవు చున్నారు. నయమాను యొక్క కుష్టురోగమును యొర్దాను బాగుచేయలేదు గాని దేవుడే అతనిని శుద్ధిచేసెను. సంఘములో ఉన్న మనుష్యులను ఎవరూ రక్షించరుగాని ప్రభువే రక్షించువాడు. అయనే ఆయన సంఘమును రక్షించును (ఎఫె 5:23). సంఘమును ఎంపిక చేయుట మనుష్యుని యొక్క పనికాదు కాని అది ప్రభువు యొక్క పనియై యున్నది.

నయమాను బుద్ధిహీనముగా ప్రవర్తించినప్పటికి అతని దాసులలో ఒకడు 'నాయనా! ఆ ప్రవక్త ఏదైన ఒక గొప్ప కార్యము చేయుమని నియమించిన ఎడల నీవు చేయకుందువా ? అయితే స్నానము చేసి శుద్ధుడవు కమ్ము అను మాట మేలు కాదా ! అని చెప్పినపుడు అతడు పోయి దైవజనుడు చెప్పినట్లు యొర్దాను నదిలో ఏడుమార్లు మునుగగా అతని దేహము పసిపిల్ల దేహమువలెనై అతడు శుద్ధుడాయెను (2 రాజు 5:14). లూకా 4:27). యొర్దాను నదిలోని నీరు కాదు అతని స్వస్థ పరచినది నయమాను విధేయత చూపినపుడు దేవుడే అతనిని స్వస్థపరచెను. బాప్తిస్మము విషయములో కూడా అంతే. మనుష్యుని నీళ్ళు రక్షించవు గాని దేవునికి విధేయత చూపి ఆయన చెప్పినట్లుగా చేయుటవలన ఆయనే రక్షించును. అలాగే సంఘము రక్షించదు గాని దేవుని ప్రణాళికను మనము విశ్వసించినపుడు దేవుడే మనలను రక్షించి ఆయన సంఘమైన క్రీస్తు సంఘములో సభ్యునిగా చేర్చును.

ఈ భూమిపై మానవుయొక్క విధి ఏమనగా "దేవుని యందు భయభక్తులు కల్గి ఆయన కట్టడలను అనుసరించి నడచుకొనుట (ప్రసంగి 1:13). దేవుని యొక్క ప్రణాళిక ప్రకారం నడుచుకానుటకు ప్రయత్నించకుండా ఆయన యొక్క సంకల్పాన్ని ప్రశ్నించకూడదు. దేవుడు చెప్పినదివిని ఆయన చెప్పిన దానిని అంగీకరించి విశ్వాసము వలన నడుచుకొనుటకు ప్రయత్నించుకుండా ఆయన యొక్క సంకల్పాన్ని ప్రశ్నించ కుండా ఆయన యొక్క సంకల్పాన్ని ప్రశ్నించకూడదు. దేడువు చెప్పినది విని ఆయన చెప్పిన దానిని అంగీకరించి విశ్వానమువలన నడచుకుంటూ

(2 కొరింధి 5:6) విశ్వాసమూ లముగా జీవించాలి (రోమా 1:17). కాని దేవునితో మనము వాదించ కూడదు .

– క్లైమ్ తుర్మన్

## అమలులో యున్నది పాతనిబంధనా లేక క్రొత్త నిబంధనా
## (Which Covenent ? Old Testament or New Testament?)

పాతనిబంధనయే మానవులకు దేవుని అంతిమ బయల్పాటు అని దేవుడు ఎన్నడు తలంచలేదు. రెండు వేల సంవత్సరముల క్రితము దేవుడు పాతనిబంధన స్థానములో క్రొత్తనిబంధన నిచ్చెను, పాతధర్మశాస్త్రమును నాశనము చేయు టకు యేసుక్రీస్తు ఈలోకములోనికి రాలేదు గాని దానిని నెరవేర్చుటకు వచ్చెను (మత్తయి 5:17-18; లూకా 24: 44). పాతనిబంధన లేక ధర్మా శాస్త్రము ఒక ప్రత్యేక ప్రయోజనము కొరకీ యబడెను. ఆ ప్రయోజనము నెరవేర్చ బడగానే క్రొత్తనిబంధన ఈయబడెను.

పాతనిబంధన యొక్క ప్రయోజనమును అపొ.పౌలు గలతీ 3:22-29లో తెలియజేసాడు. "మనము విశ్వాసమూలమున నీతిమంతులని తీర్చబడునట్లు క్రీస్తునొద్దకు మనలను నడిపించుటకు ధర్మశాస్త్రము మనకు బాలశిక్షకుడాయెను. అయితే విశ్వాసము వెల్లడియాయెను గనుక ఇక బాల శిక్షకుని క్రింద ఉండము" అని అతడు తెలియజేసాడు (గలతీ 3:24-25). ధర్మశాస్త్రము మోషేద్వారా క్రీ।।పూ।। 1500 (క్రితము) అనుగ్రహింపబడెను. గాని యేసు ప్రభువు వ్యక్తిగతముగా క్రొత్తనిబంధనను, అనగా సువార్త సంబంధమైన విశ్వాస క్రమమును అనుగ్రహించెను అని యోహాను 1:17 చెప్పుచున్నది.

పాతనిబంధన పాపులను నీతిమంతులనుగా తీర్చ లేకపోయినందున దానిని దేవుడు శాశ్వతముగా యుండాలని కోరుకొనలేదు. "మీరు మోషే ధర్మశాస్త్రము వలన ఏ విషయములలో నీతిమంతులుగా తీర్చబడలేకపోతిరో ఆవిషయములన్నిటిలో విశ్వసించు ప్రతి వాడును ఈయన వలననే నీతి మంతుడుగా తీర్చబడును" (అపొ. కా. 13:39). "ఏలయనగా ధర్మశాస్త్ర సంబంధమైన క్రియలమూలముగా ఏమనుష్యుడును ఆయన దృష్టికి నీతిమంతుడని తీర్చబడడు. ధర్మశాస్త్రము వలన పాపము

నగా ఎట్టిదో తెలియబడుచున్నది" (రోమా 3:20). "మనుష్యుడు యేసు క్రీస్తునందలి విశ్వాసము వలననే గాని ధర్మశాస్త్ర సంబంధమైన క్రియల మూలమున నీతిమంతుడుగా తీర్చబడడని యెరిగి మనమును ధర్మశాస్త్ర సంబంధమైన క్రియల మూలమునగాక క్రీస్తునందలి విశ్వాసము వలననే నీతి మంతులమని తీర్చబడుటకై యేసు క్రీస్తునందు విశ్వాస ముంచి యున్నాము. ధర్మశాస్త్ర సంబంధక్రియలమూలమున ఏ శరీరియు నీతి మంతుడుగా తీర్చబడడు గదా" (గలతీ 2:16).

అందువలన మనము పాతధర్మశాస్త్రము నుండి విడుదల పొందియున్నామని లేఖనములు బోధించుచున్నవి (రోమా 7:6-7). "విశ్వసించు ప్రతివానికి నీతికలుగుటకై క్రీస్తు ధర్మశాస్త్రమునకు సమాప్తియై యున్నాడు" (రోమా 10:4). పాతధర్మశాస్త్రము క్రీస్తు సిలువకు మేకులతో కొట్టివేయబడెను (కొలస్స 2:14). అదిపడగొట్టబడెను, కొట్టివే యబడెను (ఎఫెసీ 2:15-16). కొట్టివేయ బడినదే మహిమగలదై యుండిన యెడల, నిలుచునది మరి యెక్కువ మహిమ గలదై యుండునుగదా (2 కొరింథీ 3:11).

నేడు మన నిరీక్షణ క్రొత్తనిబంధన యందున్నది, "ఆధర్మశాస్త్రము దేనికిని సంపూర్ణ సిద్ధికలుగ జేయలేదు గనుక ముందియ్యబడిన ఆజ్ఞబలహీనమైనందు నను అది నివారణ చేయబడియున్నది అంత కంటె శ్రేష్టమైన నిరీక్షణ దాని వెం ప్రవేశపెట్టబడెను. దీని ద్వారా మనమ దేవుని యొద్దకు చేరుతున్నాము" హెబ్రీ 7:18-19). యేసుక్రీస్తు, ఆయన సువా ఈ శ్రేష్టమైన నిరీక్షణన మనకనుగ్రహించు చున్నారు. "ఈయన యైతే మరి యెక్కువైన వాగ్దానములన బట్టి నియమింపబడి మరి యెక్కువైన నిబంధనకు మధ్యవర్తియై యున్నాడ గనుక మరి శ్రేష్టమైన సేవకత్వము పొంది యున్నాడు" (హెబ్రీ 8:6). పాత క్రొత్త నిబంధనల తారతమ్యమును చూపిస్తు క్రొత్త నిబంధన క్రీస్తు రక్తముచే ముద్రింప బడినదని గమనించుట మంచిది (మత్త యి 26:28; హెబ్రీ 10:29).

దేవుని అనుగ్రహము పొందుటకు పాతనిబంధనను సరించుట ఈనాడు వ్యర్థము. "మీలో ధర్మశాస్త్రము వలన నీతి మంతులని తీర్చబడువారెవరో వారుక్రీస్తు లోనుండి బొత్తిగా వేరుచే యబడియున్నారు, కృపలోనుండి తొలగి పోయి యున్నారు" (గలతీ 5:4). "నేను దేవుని కృపను నిరర్థకము చేయను; నీతిధర్మశాస్త్రము వలన నైతే ఆపక్షమందు క్రీస్తుచనిపోయినది వ్యర్థమే" (గలతీ 2:21).

"ధర్మశాస్త్రములో మోషేయు ప్రవక్త

లును ఎవరిని గూర్చి వ్రాసిరో ఆయనను గొంటిమి: ఆయన యోసేపు కుమారుడైన నజరేయుడగు యేసు" అని ఫిలిప్పుతో కూడమనము సంతోషించ వచ్చును (యోహాను 1:45). మోషే ధర్మ శాస్త్రమును, ప్రవక్తల గ్రంథములును రాబోవు క్రీస్తును గూర్చి, ఆయన సంఘము ను గూర్చి మనకు తెలియజేయు చున్నవి. సువార్తకొరకు అవి మానవులను సిద్ధపరచినవి (అపొ.కా. 28:23; ఎఫెసీ 3:3-13), 'ధర్మశాస్త్రమం దును, ప్రవక్తల గ్రంథముల యందును వ్రాయబడి యున్నవన్నియు నమ్మి, నీతిమంతులకును అనీతిమంతులకును పునరుత్థానము కలుగుబోవుచున్నదని వీరు నిరీక్షించుచున్నట్టు నేను కూడ దేవుని యందు నిరీక్షణ యుంచి, వారు మత భేదమని పేరుపెట్టు ఈమార్గము చొప్పున నా పితరుల దేవుని సేవించుచున్నానని" చెప్పిన అపొ.పౌలుతో మనము కూడ ఏకీభవించగలము (అపొ.కా. 24: 14-15).

క్రొత్తనిబంధన పాతనిబంధన పునాదిపై ఆధారపడి యున్నది గనుక నేడు మనము పాతనిబంధనను తప్పకచదవాలి. పాతనిబంధన తెలియకుండా, క్రొత్తనిబంధనను సరిగా అర్థము చేసికొనలేము. మరియు దేవుని గూర్చి, సృష్టిని గూర్చి మానవుని గూర్చి, విధేయత అవిధేయతలను గూర్చి గ్రహించుకోగలము (రోమా 15:4). అయితే నేడు సజీవులైయున్న మానవులందరికి క్రొత్త నిబంధన మాత్రమే దేవుని చట్టమై యున్నది. అంత్యతీర్పువాడు మానవులు తాము ఏనిబంధన కాలములో జీవించిరో దానిని బట్టివారికి తీర్పుతీర్చబడును ప్రక 20:12).

| పాత నిబంధన | | క్రొత్తనిబంధన |
|---|---|---|
| మొదటి హెబ్రీ 10:9 | - | రెండవది హెబ్రీ 10:9 |
| పాతది. హెబ్రీ 8:13 | - | క్రొత్తది. హెబ్రీ 8:13; 9:15 |
| భూమిపై ప్రధాన యాజకుడు | - | పరలోక ప్రధాన యాజకుడు. హెబ్రీ8:1 |
| లేవీ గోత్ర యాజకులు. హెబ్రీ 7:1 | - | యూదా గోత్ర యాజకుడు హెబ్రీ 7:13-14. |
| యాజకులు మర్త్యులు హెబ్రీ 7: 23 | - | ప్రధాన యాజకుడు నిరంతరంజీవించువాడు హెబ్రీ7:24. |
| మోషేద్వారా ఇయ్యబడెను | - | యేసుక్రీస్తు ద్వారా ఇయ్యబడెను |
| మధ్యవర్తి - మోషే నిర్గ 20:19 | - | క్రీస్తు ద్వారా హెబ్రీ 9:15, 12:24 |

| | |
|---|---|
| బలహీనమైనది. హెబ్రీ 8:7 | శ్రేష్టమైనది హెబ్రీ 8:6 |
| బలహీన వాగ్దానములు. హెబ్రీ 8:6 | శ్రేష్టమైన వాగ్దా నములు హెబ్రీ 8:6 |
| లోపముగలది. బలులు తరుచు అర్పింపబడేవి. హెబ్రీ 9:9, 10:1-4. | సంపూర్ణ బలి యాగము. హెబ్రీ 9:12 |
| | క్రీస్తురక్తము హెబ్రీ 9:12 |
| జంతువుల రక్తము. హెబ్రీ 10:4 | పాపక్షమాపణ యున్నది |
| పాపక్ష మాపణ లేదు. హెబ్రీ 10:4, 11 | హెబ్రీ 9:15; అపొ.కా. 13:18 |
| జంతు రక్తముచే ప్రతిష్ఠింపబడెను హెబ్రీ 9:19 | క్రీస్తు రక్తముచే ప్రతిష్ఠింపబడెను హెబ్రీ 9:18-28 |
| పాపముల జ్ఞప్తి హెబ్రీ10:1-3. | పాపముల జ్ఞప్తియికవుండదు హెబ్రీ 9:14; 1 పేతురు 3:21. |
| దేవుని యెదుట ధైర్యములేదు | దేవుని యెదుట ధైర్యమున్నది హెబ్రీ 10:19. |
| అది ఒక్క జనాంగముకే మలాకీ 4:4 | సర్వజనాంగములకు మత్త 19-20 |
| తాత్కాలికమైనది గలతీ 3:19 | శాశ్వత మైనది గలతీ 1:6-9 |
| భౌతికమైనది హెబ్రీ 9:10 | ఆత్మీయమైనది యోహా 4:23-24 |
| ఛాయారూపకము హెబ్రీ 9:13 | ఆత్మశుద్ధి 1 పేతురు 1:22 |
| శరీర శుద్ధి హెబ్రీ 9:13 | నిజాస్వరూపము హెబ్రీ 8:1-5 |
| మహిమగలది 1కొరింథీ 3:9-10 | అత్యంతమహిమ గలది 1 కొరి 3:10 |
| రాతి మీద చెక్కబడెను 1 కొరి 3:7 | హృదయముల మీద వ్రాయబడెను హెబ్రీ 8:10 |
| గతించిపోయెను. 2 కొరింథీ 3:11 | నిలిచియున్నది 2 కొరింథీ 3:11 |
| తీసివేయబడెను. హెబ్రీ 10:9 | స్థిరపర చబడెను హెబ్రీ 10:9 |
| కొట్టివేయబడెను ఎఫెసీ 2:15 | శాశ్వతముగా యుండును. యోహాను 12:48 |
| విడుదలచేయబడితిమి రోమా 7:6 | ఒక్కసారే అప్పగింపబడెను యూదా :3 |
| తుడిచివేయబడెను కొలస్స 2:14 | స్థిరముగా నిలిచియున్నది కొలస్స 1:23 |

- లూయిస్ రష్మోర్

# ప్రభుత్వము యెడల క్రైస్తవుని బాధ్యత
## (Christia's Responsibility to the Government)

క్రైస్తవుడు పాలకులకు లోబడి యుండవలెను. "అధిపతులకును అధికారులకును లోబడి విధేయులుగా ఉండవలెనని " తీతు 3:1 లో వ్రాయబడి యున్నది "ప్రతి వాడును పై అధికారులకు లోబడియుండవలెను" అని రోమా 13:1 చెప్పుచున్నది. మనుష్యులు నియమించు ప్రతికట్టడకును ప్రభువు నిమిత్తమై లోబడి యుండుడి" యని 1పేతురు 2:13 చెప్పుచున్నది.

ప్రభువు నిమిత్తమై పాలకులకు లోబడి యుండాలా "ఏలయనగా దేవుని వలన కలిగినది తప్ప మరి ఏ అధికారము ను లేదు" (రోమా 13о1 'కాబట్టి అధికారమును ఎదిరించువాడు దేవుని నియమమును ఎదిరించుచున్నాడు" (రోమా 13:2). "రాజు వలన పంపబడిన వారని వారికిలోబడియుండుడి... దేవునికి దాసులమని లోబడియుండుడి " (1 పేతురు 2:14-16).

ప్రభత్వము యొుక్క ప్రతి నాగరికచట్టమునకు లోబడి యుండాలి. మనుష్యులు నియమించు ప్రతి కట్టడకును లోబడి యుండాలని పై వాక్యము చెప్పుచున్నది. ప్రతి కట్టడ అన్నపుడు భవన నిర్మాణచట్టములు, పన్నులు, శాంతి భద్రతలు మొ॥గు విషయముల పై చట్టసభలు చేయు కట్టడలన్నీయని అర్ధము అట్టికొన్ని చట్టములు సహేతుకములు కావనియుచ హాస్యాస్పదమైనవనియు మనము తలంచువచ్చును. గాని చట్టము, చట్టమే ఫలాని చట్టము నాకిష్టము లేదని దానికి నేను లోబడని యెడల ఇంకొకనికి మరొక చట్టము ఇష్టము కాకపోవచ్చును. అట్టి సందర్భములో అందరు అన్ని చట్టములకు అవిధేయత చూపుట సంభవించి గందరగోళము ఏర్పడును.

గనుక అన్ని దశలలోను ప్రభుత్వాధికారులకు మనము లోబడి యుండవలెను. రాజు అందరికి అధిపతి యనియు నాయకులు దుర్మార్గులకు ప్రతి దండన చేయుటకు పంపబడిన వారనియు మనము గ్రహించవలెను. గనుక మన

దేశము యొక్కయు రాష్ట్రము యొక్కయు విధులకు మనకు తప్పక లోబడి యుండాలి.

ప్రభుత్వశాసనములు దేవుని చిత్తానికి భిన్నముగా లేనంత వరకు ప్రభుత్వాధికారులకు అన్ని వేళలా మనములోబడి యుండాలి. బైబిలు బోధకే ఒకడు లోబడి యుండాలి. "మనుష్యులకుకాదు, దేవునికే మనములోబడవలెనుగదా" (అపొ.కా. 5:29) ఏదైనా ప్రభుత్వ చట్టము మనకు ఇష్టము లేనందున దానికి అవిధేయు లము కాకూడదు ఆ చట్టము దేవుని చిత్తానికి వ్యతిరేకముగా లేనంతవరకు దానికి లోబడే యుండాలి అక్కడ మన వ్యక్తిగత ఇష్టాయిష్టాలు పనికి రావు.

- రోజర్ కేంబెల్

**సత్యవాణి T.V. కార్యక్రమములను**
**ప్రతి బుధవారము సాయంత్రం 6:30 గంటలకు రక్షణ ఛానల్ లోను, శనివారం ఉదయం 8 గంటలకు ఆరాధన ఛానల్ లోను, మరియు ఆదివారం సాయంత్రం 6:00 గంటలకు శుభవార్త ఛానల్‌లోను చూడండి.**

చదలాడలో సోదరులు మల్లినీడి ప్రేమ్‌కుమార్ గారు బలమైన సేవ చేయుచు, తన స్వంతఖర్చులతో ఆలయమును నిర్మించిరి. వందలాది ప్రజలు, గ్రామస్థులు హాజరై మంచి విందులో పాల్గొనిరి.

డిశంబరు మొదటి తేదీ రోజుననే చదలాడలో రిక్కీగూటం గారు మెడికల్ కేంప్ నిర్వహించిరి. కాకినాడ నుండి డెంటిస్టులు, ఆర్థోపెడిక్ డాక్టర్లు, జనరల్‌ఫిజిషియన్లు వచ్చి ఆ ఉచిత వైద్యశిబిరంలో పాల్గొని ఉచితముగా తమ సేవలనందించిరి. మరియు పిఠాపురం క్రిష్టియన్ ఆసుపత్రి నుండి కంటి వైద్యనిపుణులు, తదితర వైద్యబృందము వచ్చి అనేకులకు కండ్ల పరీక్షలు చేసి ఆపరేషన్ అవుసరమైన వారికి ఉచితముగా దానిని నిర్వహించుటకు ఏర్పాట్లు చేసిరి. ఆ ఒక్క రోజులోనే చదలాడ గ్రామములో ఇంచుమించు **1500** మంది ఉచితవైద్యపరీక్షలు చేయించుకొనగా, అందరికీ రిక్కీగూటం గారు ఉచితముగా ఔషధములు అక్కడికక్కడే అందజేసిరి. చదలాడ **క్రీస్తుసంఘమును** ఆగ్రామస్థులు, పెద్దలు,నాయకులు అభినందించిరి. రిక్కీగారి సేవలనుకొనియాడిరి.

**2012** జనవరి మొదటి వారములో క్రొత్తసంవత్సర కేలండరు **సత్యవాణి**లోలభ్యమగును. ఒక్కొక్కకాపీ25/-రూ॥లుమరియు పోస్టేజీ10రూ॥లు అగును. వలయువారు **సత్యవాణి**కి వ్రాసి, డబ్బుపంపిపొందవచ్చును.


మా చిరునామా:

**సత్యవాణి**

7-9-35 సాంబమూర్తి వీధి

కాకినాడ - 533 004

Ph:0884 - 2363722

# మీకొకగొప్ప సదవకాశం

సత్యవాణి ద్వారా ప్రచురింపబడిన అత్యంత విలువైన పుస్తకములు 15 రకములు ఇప్పుడు లభ్యమగుచున్నవి. వాటి నికర మూల్యము 500 రూ॥లు అగును. గాని మీరు 85/- రూ॥లు మాత్రమే మాకు M.O పంపి వాటిని ఉచితముగా పొందవచ్చును. బైబిల్ విద్యార్థులకు, బోధకులకు,తర్బీతుశాలలకు యిది గొప్ప సదవకాశం. ఈ రోజే మాకు వ్రాయండి. M.O పంపించి పుస్తకములను పొందండి. మీ యింటిలో మినీ లైబ్రరీని స్థాపించండి.

**Satya Vani**

**#7-9-35, Sambamurty Street,**

**Kakinada - 533 004. Ph: 0884- 2363722**

RNI Regd. No. 69973/98
Postal Regd. No VM/KD/02/2009-11

TO

From:

**SATYA VAKKU**

P.O. Box 80, Kakinada - 533 001

Edited & Published by Joshua Gootam. Printed by him at Satya Vani Publication, Sambhamurthy St. Kakinada - 533 004